
అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్


సభకు హాజరైన జనం

# దారులన్నీ ఇల్లెందు వైపే..

- వేలాదిగా తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు
- దారి పొడవునా గులాబీ జెండాల రెపరెపలు
- బీఆర్ఎస్ అధినేత రాకతో పార్టీ శ్రేణుల్లో జోష్

ఇల్లెందు/ టేకులపల్లి, నవంబర్ 1: ఇల్లెందులో బుధవారం జరిగిన సీఎం ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 75 వేల పైచిలుకు ప్రజలు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు తరలివచ్చారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఇంత పెద్ద సభ జరగలేదని బీఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జీ వినీత్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి చోట పోలీసులను మోహరించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని వాహనాలను పార్కింగ్ స్థలాలకు తరలించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఎం సభ ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

### టేకులపల్లి నుంచి తరలిన శ్రేణులు

ఇల్లెందులో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి వేలాది బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లారు. ఈ సందర్భంగా తమ అభిమాన నాయకుడు కేసీఆర్ రాక సందర్భంగా జెండాలు ధరించి వారి అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో సభకు వచ్చిన వారికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

### కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించిన దిండిగాల

ఇల్లెందు నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం బుధవారం ఇల్లెందులో బుధవారం ఏర్పాటు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.





ఎమ్మెల్యే హరిప్రియ కుమార్తెను ముద్దు చేస్తున్న సీఎం కేసీఆర్, ల్యాండ్ అవుతున్న సీఎం చాపర్









హెలీప్యాడ్ వద్ద సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న దిండిగాల రాజేందర్, టేకులపల్లి మండలం నుంచి ఇల్లెందు సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు


వేదిక వద్ద మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న శ్రేణులు


కుటుంబ సమేతంగా సభకు..

## కేసీఆర్‌తోనే సుపరిపాలన



టేకులపల్లి, నవంబర్ 1: రాష్ట్ర సుపరిపాలన, సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజా శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేనటువంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలచారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులను తెలుసుకొని కులమతాలకు అతీతంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆ పథకాలను ప్రజలకు చేరవేసి ప్రజల మన్ననలను పొందడం ఒక్క కేసీఆర్‌కే సాధ్యమైంది.

**- ఉండేటి బసవయ్య, సులానగర్, టేకులపల్లి మండలం**

## ప్రజల హృదయాలలో సీఎం కేసీఆర్



టేకులపల్లి, నవంబర్ 1: బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేపథకాలు, ప్రతి గ్రామంలో సీసీ, బీటీ రోడ్లు వేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, ప్రజల హృదయాల్లో సీఎం కేసీఆర్ ఉన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశాపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారు. బడుగు బలహీన వర్గాలు, కులవృత్తులకు ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిలిచారు. ఇల్లెందు నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియనాయక్‌కు అత్యధిక మెజార్టీలో గెలిపిస్తాం.

**- ధారావత్ బాలాజీ, రేగులతండా, టేకులపల్లి మండలం**

## కేసీఆర్ చేసిన సాయం మరువం..



టేకులపల్లి, నవంబర్ 1: పేదప్రజల అభివృద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటాం. ఆయన చేసిన సాయం జీవితాంతం మరువం. మాకు పోడు పట్టాలు ఇచ్చి దాంతో పాటు రైతు బంధు, రైతుబీమా ఇచ్చిన మనసున్న మనిషి కేసీఆర్ ఈరోజు మా ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉంది. ఆయన్ని చూడాలని సభకు వచ్చాం. రాష్ట్రంలో పేదల జీవితాలలో వెలుగులు నింపిన కేసీఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు బీఆర్ఎస్‌కు అండగా నిలబడి మాకు చేసిన సహాయానికి కృతజ్ఞతగా కారు గుర్తుకు ఓటువేసి గెలిపించుకుంటాం.

**- వట్టం మంగతాయారు, బయ్యారం మండలం**

## కేసీఆర్‌కే మా ఓటు



కొన్ని సంవత్సరాలుగా పోడు సాగు చేస్తున్నాం. గతంలో ఎంతో మంది రాజకీయ నాయకులు వచ్చి పోడు సమస్యను తీరుస్తామని చెప్పి తీర్చలేదు. సీఎం కేసీఆర్ వచ్చి పోడు పట్టాలు ఇస్తానని చెప్పి మాట తప్పకుండా పోడు పట్టాలు ఇచ్చారు. దాంతోపాటు రైతు బంధు, రైతు బీమా ఇచ్చిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్. చెప్పిన మాటను నిలబెట్టుకున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చుకుంటాము. బానోత్ హరిప్రియానాయక్‌ను గెలిపించి సీఎం కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇస్తాం.

**- హలవత్ కేసీలీ, ఇల్లెందు మండలం**

## భూ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

పాల్వంచ, నవంబర్ 1: పాల్వంచ మండల వ్యాప్తంగా ఒక యూనియన్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తిని పాల్వంచ పోలీసులు అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్సై రాము కథనం ప్రకారం.. పట్టణంలోని వెంగళరావు కాలనీలో రహీమున్నీసా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తిస్థాయిలో విచారణ జరపగా రహీమున్నీసాకు చెందిన ఇంటిని కబ్జా చేసి ఆమెను బెదిరించినట్లు విచారణలో తేలడంతో వానపాకుల రాంబాబు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. 2007లో రహీమున్నీసాకు వెంగళరావు కాలనీలో ఇందిరమ్మకాలనీ ఇల్లు వచ్చింది. స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టింది. ఆర్థిక వెసలుబాటు లేక ఇంటి నిర్మాణం పూర్తిస్థాయిలో చేయలేకపోయింది. ఇదే క్రమంలో తన భర్త అకాల మరణం కూడా వారి స్థితిగతులను తిరగరాశాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆమె హైదరాబాద్‌లోని తల్లిగారి ఇంటి వద్ద ఉంటూ రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఇదే అదునుగా భావించిన రాంబాబు తన అనుచరురాలైన భద్రమ్మతో ఇంటి పైకప్పు ఏర్పాటు చేపించి ఆమెను అందులో నివాసం ఉంచుతున్నాడు. విషయం తెలుసుకున్న రహీమున్నీసా ఇదేంటి తన ఇంట్లో మీరు ఉంటున్నారని ప్రశ్నించగా ఇది తన ఇల్లు అని, మీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించింది. మా యూనియన్‌లో చేరితే వేరేచోట 90 గజాల స్థలాన్ని ఇప్పిస్తామని, ఇదే ఇల్లు కావాలంటే కుదురదని బెదిరించాడు. మళ్లీ ఇంటి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆ ఇల్లు రహీమున్నీసాది అని నిర్ధారణ కావడంతో రాంబాబుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.